నగరంలో 'మాక్ డ్రిల్'

రసూల్‌పురా జంక్షన్‌లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న బేగంపేట ఇన్స్ పెక్టర్ బి.ప్రసాదరావు.

హైదరాబాద్, మే7, ప్రభాతవార్తః పహల్గాం దాడి నేపథ్యంలో భారత్ ప్రతి కార్య చర్యకు సిద్ధమైంది. ఈ క్రమంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల శిబిరాలపై 'ఆపరేషన్ సిందూరం 'పేరిట భారత్ సైనికులు విచక్షణరహితంగా దాడులు చేసింది. ఇకపై భారత్-పాక్ నడుమ ఉద్రిక్తతల తరుణంలో కేంద్ర హోంశాఖ ఆదే శాల మేరకు పోలీస్ యంత్రాంగం మరింత సమాయత్తమైంది. ప్రజల రక్షణకై అధికారుల అప్రమత్తంపై నగర వ్యాప్తంగా ఆపరేషన్ అభ్యాస్ పేరిట 'మాక్‌డ్రిల్' చేపట్టారు. ఆయా శాఖలు పాల్గొన్న ప్రదర్శనల్లో అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన తీరును వ్యవహరించారు. అక్కడడక్క ప్రాంతాల్లో

ముందుగా రెండు నిమిషాలు సైరన్ మోగాయి. యుద్ధం చేయాల్సి వస్తే ప్రజలు కచ్చితంగా పాటించాల్సిన భద్రత అంశాలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది వివరించారు. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్, ఎన్ఎఫ్‌సీ, బేగంపేట రసూ ల్‌పురా జంక్షన్, రాజేంద్రనగర్ పరిధిలోని కిస్మత్ పూర్, సంతోష్‌నగర్ ఐఎస్ సదన్ చౌరస్తా సమీపంలోని బిపిఎస్ ట్విన్ టవర్స్ తదితరల ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్‌ను నిర్వహించారు. సంఘవిద్రోహశక్తులు దాడులు చేస్తే కాపాడడం, తప్పించుకోవడం వంటి ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించారు. ఒకవేళ భారీ అంతస్తుల్లో ఉన్నవారిని తరలించడం పై స్పష్టంగా చూపించారు. పన్నెండు విభాగాల శాఖలు అభ్యాస్ చర్యలో పా లు పంచుకున్నారు.

బండ్లగూడ కార్పోరేషన్‌లోని కిస్మత్‌పూర్‌లో జాతీయ స్థాయి పౌర రక్షణ మాక్ డ్రిల్‌లో పాల్గొన్న కమిషనర్ శరత్‌చంద్ర, డిఐ తదితరులు.

పర్యవేక్షిస్తున్న డిఎఫ్ఓ వెంకన్న, డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్

ప్రగతినగర్ విద్యుత్ ఏఈపై ఎసిబి దాడులు..

-రూ.10 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు

నిజాంపేట్, మే 7, ప్రభాతవార్త నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఆపరేషన్)గా పనిచేస్తున్న జ్ఞానేశ్వర్ ఏసీబీకి పట్టుబడ్డాడు. మిథిలా నగర్‌లోని ఓ బిల్డింగ్ ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కేవీ లైన్ మార్చేందుకు నెల రోజుల క్రితం కాంట్రాక్టర్‌ను రూ. 50వేలు లంచం డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం తన కార్యాలయంలోనే సదరు కాంట్రాక్టర్ నుంచి రూ.10వేలు లంచం తీసుకుంటుండగా పక్కా సమాచారంతో అప్పటికే మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు జ్ఞానేశ్వర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

జ్ఞానేశ్వర్

జవహర్‌నగర్‌లో తెగిపడిన లిఫ్ట్

-ముగ్గురు ఉత్తరప్రదేశ్ కార్మికులు మృతి

హైదరాబాద్, మే7, ప్రభాతవార్తః జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు నిర్మాణ పనుల్లో ప్రమాదం జరిగింది. బుధవారం పవర్ ప్రాజెక్టులో లిఫ్ట్‌తో కార్మికులు పనులు చేస్తుండగా ఆకస్మాత్తుగా లిఫ్ట్‌వైర్ తెగి ఒక్కసారిగా నేలపై వేగంగా ఢమాల్‌గా పడింది. దీంతో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురు కార్మికులు సురేశ్ సర్కార్ (20), ప్రకాశ్‌మండల్ (24), అమిత్రాయ్ (22) తీవ్రగాయాలతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

షార్ట్ సర్క్యూట్‌తో కొరియోగ్రాఫర్ దుర్మరణం

నార్సింగి, మే 7 ప్రభాతవార్త : షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ కొరియో గ్రాఫర్ దుర్మరణం చెందాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామం శ్రీనగర్ కాలనీ కుతుబ్ ఆర్కేడ్ అపార్టుమెంట్‌లో నివసిస్తున్న పోరేటి వీరేందర్‌రెడ్డి(38) డ్యాన్స్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి వీరేందర్‌రెడ్డి ఉంటున్న ఫ్లాట్‌లో ఏసీ నుంచి షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఫర్నీచర్ అంతా కాలిపోయింది. అదే గదిలో నిద్రిస్తున్న వీరేందర్‌రెడ్డి సైతం మంట్లో కాలిపోయాడు. పక్కింట్లో ఉన్న ప్రకాశ్‌రెడ్డి, విజయ, మౌతిక, నిషాంత్‌రెడ్డిలు గమనించి చుట్టు పక్కల వారి సహాయంతో తులుపులు బద్దలు కొట్టారు. ఫైర్ ఇంజన్‌లకు సమాచారం అందించడంతో అవి వచ్చి మంటలను ఆర్పివేశారు. గదిలో పడి ఉన్న వీరేందర్‌రెడ్డికి సిపిఆర్ చేసిన స్పందించకపోవడంతో అప్పటికే మృతి చెందాడని 108.సిబ్బంది స్పష్టం చేశారు. మృదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తలరించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు వివరించారు.

బైక్‌ను ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

-ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

దుండిగల్, మే 7 ప్రభాతవార్త: గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందగా, ఇరువురు గాయాలపాలైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టే షన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మెదక్ జిల్లా, నిజాంపేట మండలం, ఎస్సి కాలనీకి చెందిన కొమ్మటి రఘు(23) జీవనో పాధి కోసం నగరానికి వలస వచ్చి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఉపా ధి పొందుతూ గండిమైసమ్మ నివాసం ఉంటున్నాడు. ఈక్రమంలో బుధవారం ఉదయం తెల్లవారుజామున 5:30గంల ప్రాంతంలో తన స్నేహితులతో కలిసి బైక్ మీద ఉద్యోగానికి వెళ్తుండగా మార్గమధ్యంలోని పిస్తా హౌస్ దాటగానే గుర్తు తెలియని వాహానం వీరి బైక్‌ను ఢీకొట్టి వెళ్ళింది. ఈప్రమాదంలో రఘు అక్కడికక్కడే దుర్మరణం చెందగా తన స్నేహితులు తీవ్రగాయాల పాలైయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

స్మశాన వాటికలను ప్రైవేటు పరం చేయరాదు : చెన్నయ్య

బేగరిల సమావేశంలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

సైఫాబాద్, మే 7 ప్రభాతవార్త: అన్ని రంగాలలో వెనుకబడ్డ బేగరి వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం ముందుండి పోరా టం చేస్తుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య చెప్పారు. దశాబ్దాలపాటు స్మశాన వాటికలను బేగరి కులస్తులు కాపాడుకుంటు వస్తున్నారని, ప్రస్తుతం ఈ స్మశాన వాటికలను ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తే సహించేది లేదని, బేగరిలకు న్యాయం జరిగే వరకు ఎంతటి పోరాటానికైన సిద్ధమేనని ఆయన హెచ్చరించారు. బుధవారం నాడిక్కడ జరిగిన తెలంగాణ మాల బేగరి కాటికాపరుల సంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బ్యాగరి కులస్తులందరూ ఐక్యంగా ఉండాలని, ఏమైన సమస్యలు వస్తే ఐక్యంగా ఎదుర్కొనాలని సూచించారు. వారికి మాల మహానాడు ఎల్లవేళల అండగా ఉంటుందని జి.చెన్నయ్య హామీ ఇచ్చారు. ఈ సమావేశం సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్ యక్షుడు బేగరి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎత్తటి చెన్నకేశవులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి పాటనైనా అలవోకగా రాయగల రచయిత ఆత్రేయ

-రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా. జి.రాధారాణి

సినీ స్టార్‌రచయిత సాయిమాధవ్‌ను ఆత్రేయ రచనా పురస్కారంతో సత్కరిస్తున్న జస్టిస్ జి.రాధారాణి, సారిపల్లి, ఓలేటి, లంక, ఎస్వీఆర్ తదితర అతిథులు

రవీంద్రభారతి, మే 7 ప్రభాతవార్త : ఎలాంటి పాటనైనా అలవోకగా రాయగల గొప్ప సినీగేయ రచయిత ఆచార్య ఆత్రేయ అని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా. జి.రాధారాణి అన్నారు. ఆచార్య ఆత్రేయ, బుర్రా సాయిమాధవ్ పేర్లు ఈ కార్యక్రమానికే వన్నెతెస్తున్నాయని ఆమె అన్నారు. ఒక రచయిత లేకపోతే తాను లేనని చెప్పిన గొప్పనటుడు అక్కినేని నాగేశ్వరరావు అన్నారంటే ఆత్రేయ గొప్పదనం ఇట్టే ప్రస్ఫుటమౌతుందని తెలిపారు. ఆయన వ్రాయని ప్రక్రియంటూ లేదన్నారు. ఆచార్య ఆత్రేయ 104వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జస్టిస్ జి.రాధారాణి చేతులమీదుగా సుప్రసిద్ధ సినీ స్టార్‌రైటర్ బుర్రా సాయిమాధవ్‌కు మనసుకవి ఆత్రేయ రచనా పురస్కారం ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సారిపల్లి కొండలరావు ఆధ్వర్యంలో యువకళావాహిని నిర్వహణలో బుధవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ జి.రాధారాణి విశిష్ట అతిథులు సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, సిఎల్ఎన్.గాంధీ, పి.జ్యోతి, ఎస్వీ రామారావు, లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి సినీ స్టార్‌రైటర్ బుర్రా సాయిమాధవ్‌ను ఘనంగా సత్కరించి ఆచార్య ఆత్రేయ రచనా పురస్కారం ప్రదానం చేస్తారని ఆయన్ను ఎంతగానో అభినందించారు. అనంతరం ఇటీవల కళారత్న పురస్కార స్వీకర్తలు ఓలేటి, ఎస్వీఆర్‌లను ఘనంగా సన్మానించారు. ఆత్రేయ పేరు వినగానే ఆనాటి ఆణిముత్యాల్లాంటి ప్రముఖ నవలా తదితర సినిమాలు గుర్తుకొస్తాయని అధ్యక్షోపన్యాసంలో అన్న కొండలరావు పురస్కారగ్రహీత సాయిమాధవ్‌కు శుభాశీస్సులందజేశారు. ఈ సందర్భంగా సభకుముందు సాంస్కృతిక కార్యక్రమంలో అహో ఆంధ్రభోజ శీర్షికన ఆత్రేయ రచించిన అలనాటి ఆణిముత్యాల్లాంటి సినీగీతాలను వర్ధమాన గాయకులు సుమధురంగా ఆలపించి వీనులవిందు చేయగా, ప్రదర్శించిన మనసుకవి ఆత్రేయ డాక్యుమెంటరీ ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది.

హైదరాబాద్ వార్త

గౌలిపుర స్లాటర్ హౌస్ త్వరలో పున:ప్రారంభిస్తాం

-జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్

హైదరాబాద్, మే 7,ప్రభాతవార్త: సంతోష్ నగర్ సర్కిల్ గౌలిపుర మేకల మండి (స్లాటర్ హౌస్) త్వరలో పున:ప్రారంభించడం జరుగుతుందని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ అన్నారు. బుధవారం ఉదయం గౌలిపుర స్లాటర్ హౌస్ భవనం ఆయన పరిశీలించారు. మేకల మండి గతంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో బాగా నడిచిందని, కాలనీకి చెందిన ఒక వ్యక్తి కోర్టుకు వెళ్లడంతో నిలిచిపోయిందని అప్పటి నుండి స్లాటర్ హౌస్ పనిచేయకపోవడంతో ఆధార పడిన కుటుంబాలు ఇబ్బందులు పడ్డారని, కోర్టు తీర్పు ఇచ్చి చాలా రోజులు అవుతున్నందున యంత్రాలు, మరమ్మత్తులు ఇంకా కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కమ్యూనిటీ పెద్దలు ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు. బిల్డింగ్, యంత్రాల మరమ్మత్తులు, నీరు ఇతర వసతులు ఏర్పాటు

స్లాటర్‌హౌజ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి కర్ణన్, అడిషనల్ కమిషనర్ పంకజ, చీఫ్ వెంటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్ తదితరులు

చేసి త్వరలోనే పునః ప్రారంభించడం జరుగుతుందని కమ్యూనిటీ పెద్దలకు కమిషనర్ వివరించారు. ప్రాజెక్ట్ ఇంజనీర్‌కు ప్రతిపాదనలు తయారు చేయాలని కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ అడిషనల్ కమీషనర్ పంకజ, జోనల్ కమీషనర్ వెంకన్న, జోనల్ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, ప్రాజెక్టు ఎస్ఈ శ్రీలక్ష్మీ, సంతోష్ నగర్ డిప్యూటీ కమీషనర్ మంగతాయారు, గౌలిపుర కార్పొరేటర్ భాగ్య లక్ష్మీ, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

ఖబడ్దార్..'హైడ్రా' వచ్చేస్తోంది..!

- కబ్జాదారులకు వణుకుపుట్టిస్తున్న చర్యలు
- నేడు సిఎం చేతులమీదుగా పోలీసు స్టేషన్ ప్రారంభం
-ప్రభుత్వ భూములు, స్థలాలు, చెరువులు, పార్కులపై దృష్టి

హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటయ్యే బుద్ధభవన్ ఇదే

హైదరాబాద్, మే4, ప్రభాతవార్తః భూబకాసరులు, కబ్జాదారులకు 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ పోట్రెక్షన్ ఏజన్సీ)తో నిద్రపట్టడం లేదు. కలలో కూడా బుల్డోజర్లు, కూల్చివేతలే కనిపిస్తున్నాయి.. తేది, సమయం ఇవన్నీ ఏమి లేదు...ప్రభుత్వానికి సంబంధించిందా... అయితే నోటీసులుండవు.. బుజ్జగింపు పర్వాల్లేవు...నేరుగా నేలమట్టం చేసి అప్పగిస్తున్నారు..ఆక్రమణలపై సుమారు ఏడాది క్రితం రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటైన 'హైడ్రా' తొలుత ముప్పై 'ఆక్రమణల' చెరువుల నీళ్లు తాగించి అక్రమార్కులకు సర్కార్ చర్యల సత్తా ఏంటో చూపించింది. పెద్ద ఎత్తున ప్రశంసలు రావడంతో ఏకంగా తొలి పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు సిద్ధమైంది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభంకానుంది.

సాధారణ స్టేషనే..కాకపోతే కేసులే వేరు..

హైడ్రా పోలీస్‌స్టేషన్ అనేది ప్రస్తుతం ఉన్న శాంతి భద్రతల స్టేషన్‌గానే ఉంటుంది. కాకపోతే ఇక్కడ గొడువలు, మోసాలు ఇలాంటి కేసులు కాకుండా ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించిన కేసులు స్వీకరిస్తారు. డీసీపీ ర్యాంకు ఉన్న అధికారి ఎస్‌హెచ్‌వోగా తిరుమలేశ్ నియమితులయ్యారు. అయితే కాజీపేటలో ఉన్నతస్థాయిలో చేసిన ఆయన డిప్యూటేషన్‌పై ఇక్కడికి బదిలీ అయ్యారు. ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు ఎస్సైలు, పదిహేను మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు విధులు నిర్వహించనున్నారు. అయితే చిన్నపాటి గజం ప్రభుత్వ స్థలమైన కేసులు ఫైల్ చేస్తుంది. ముఖ్యంగా రోడ్ల ఆక్రమణలు, సర్కార్ భూములు, స్థలాలు, పార్కులు ఇలా ఏమైన ఆక్రమణలు చేస్తే చర్యలు చేపడుతారు. గత ప్రభుత్వాలతో నకిలీపత్రాలతో అక్రమంగా స్వాధీనం చేసుకోవడం, అడ్డదారిలో ఏళ్ల కింద కబ్జాచేసిన వాటికి నోటీసులు అందజేసి పత్రాలు పరిశీలించనున్నా రు. ఒకవేళ నకిలీవే అయితే కేసు నమోదు చేసి నాంపల్లిలో తొమ్మిదవ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ చేపడుతారు. ఏడాది నుం చి భూముల ఆక్రమణలపై సాధారణ పోలీస్‌స్టే షన్‌లపై నమోదైన కేసులన్ని 'హైడ్రా'కు బదిలీ చేస్తారు.

సింధూర్ విజయాన్ని స్వాగతిస్తూ బిజెపి విజయోత్సవాలు

జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న భాస్కర్‌గిరి తదితరులు

కంటోన్మెంట్, మే 7 ప్రభాతవార్తః జమ్మ కాశ్మీర్ పహెల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడులకు ప్రతీకార చర్యగా (మంగళారం రాత్రి)తెల్ల వారుజామున పాకిస్తాన్ ఉగ్రవాదుల 9 స్థవరలపై భారత ఆర్మీ మెరుపు దాడులు చేసి నెల మట్టం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీతాఫల్ మండి చౌరస్తా వద్ద బీజేపీ సీనియర్ నాయకుడు భాస్కర్‌గిరి ఆద్వర్యంలో సీట్లు పంపిణీ చేశారు. జాతీయ పథాకలను ప్రదర్శిస్తూ భారత్ మాతాకీ జై అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. బాణా సంచాలు పేల్చారు. ఈ సందర్భంగా భాస్కర్‌గిరి మాట్లాడుతూపహాల్గంలో మరణించిన వారికి ఆత్మ శాంతి చేకూరాలని, భారతదేశ గర్వించే విధంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని యావత్ భారత్ స్వాగతిస్తుందని తెలిపారు.ఈ దాడితో పహెల్గామ్ మృతుల కుటుంబాలకు మనశ్శాంతిని కలిగించారని అన్నారు.

సంబురాలు నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన ఆపరేషన్ సింధూర్, విజయవంతం గా జరగడానికి స్వాగతిస్తూ భారత సైన్యానికి మద్దతుగా అడిక్ మేట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాశం సాయి కృష్ణ యాదవ్ సారధ్యంలో రాంనగర్ గుండు చౌరస్తాలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జాతీయ జెండాలు పట్టుకొని రాంనగర్ గుండు నుంచి రాంనగర్ మీసేవ చౌరస్తా వరకు సైనికులకు మద్దతుగా కవాతు నిర్వహించారు. ప్రధాని మోడీ తీసుకున్న సైనిక చర్యకు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, నగర, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు దామోదరం సంజీవయ్య : మంత్రి పొన్నం ప్రభాకర్

ముషీరాబాద్, మే 7, ప్రభాతవార్త: క్రమశిక్షణ మారుపేరు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. బుధవారం దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై ఎల్బీ స్టేడియం వద్ద విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం దామోదరం సంజీవయ్య ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ అని, ఆనాడే ఒక నిరుపేద దళితుడిని ఏఐసీసీ అధ్యక్షుడిని చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా దామోదరం సంజీవయ్య మా అందరికీ ఆదర్శమని, ఆయన పేరును కర్నూలు జిల్లాకు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాస్తామని తెలిపారు. దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లాకు సంబంధించిన వారైనా, ఆయన చూపిన సామాజిక మార్గదర్శకత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నామని, అందులో భాగంగానే తెలంగాణ ముఖ్యమంత్రి ద్వారా కూడా లేఖ రాసి, కర్నూలు జిల్లాకు ఆయన పేరు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉండి ఉండటానికి సొంత ఇల్లు కూడా

దామోదరం సంజీవయ్య ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, సీనియర్ నేత వి.హనుమంతరావు

ఏర్పరచుకోని నిస్వార్థ ప్రజా నాయకుడు దామోదరం సంజీవయ్య, నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.సి.సి. ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పి.సి.సి. కార్యదర్శులు లక్పతి యాదగిరిగౌడ్, కైలాష్, గరుగంటి రమేష్, నాగభూషణం, శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఆది, అవినాష్, ఎస్సీ సెల్ రమేష్, మహేష్, రాజ్ కేశవ్, మురళీకృష్ణ, ధనరాజ్ యాదవ్, శ్రీకాంత్, వికాస్, దల్లు శివ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవాన్ని సాధించిన మహనీయుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి : రవీంద్రాచారి



వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలలో పాల్గొన్న టీడీపీ నేతలు

ముషీరాబాద్, మే 7, ప్రభాతవార్త: తన రచనల ద్వారా సామాజిక విప్లవాన్ని సాధించిన మహనీయుడు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దోజు రవీంద్రాచారి కొనియాడారు. బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలలో భాగంగా ట్యాంక్‌బండ్‌పై అట్లూరి రవీంద్రాచారి, కరుణశ్రీల ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు ఆయన హాజరయ్యారై మాట్లాడుతూ వీర బ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞాన కర్తగా, దార్శనికునిగా, మహాతత్వవేత్తగా, ఒక యోగిగా, సంఘసంస్కర్తగా, అజ్ఞానంలో మగ్గిపోతున్న మానవాళికి జ్ఞానోదయాన్ని కల్గించటానికి వచ్చిన అవతార పురుషుడని కొనియాడారు. ఆనాడు ఆయన చెప్పిన కాలజ్ఞాన వాక్కులు వేద వాక్కులుగా నిరూపితమవుతూ, నేటికీ నిజమవుతున్నాయని గుర్తు చేశారు. ఈనాడు దేశంలో ఉన్న యుద్ధ వాతావరణం గురించి కూడా ఆయన ఆనాడే బోధనలలో తెలియచేశారని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కొండా విశ్వేశ్వరరెడ్డి, చికోటి ప్రవీణ్‌లు వీర బ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ వేడుకలలో ఎస్. ప్రకాష్, మేడ్చల్ సత్యనారాయణ, తిరుమూర్తుల గౌరీ శంకర్, చంతోజు మాధవాచారి, కొల్లూరి శ్రీనివాసాచారి, మహరాజు రవీంద్రాచారి, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీఉజ్జయిని మహాకాళి అమ్మ వారి ఆలయంలో టెండర్ల కేటాయింపు

బేగంపేట మే 7,ప్రభాతవార్త

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో 2025 ఆషాడ బోనాల పండుగ కు సంబంధించి వివిధ పనులకు టెండర్లు కేటాయించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ,అసిస్టెంట్ కమీషనర్ గుత్తా మనోహర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసారు.వీటిలో విద్యుత్ దీపాలంకరణ,పూల డెకరేషన్, కలకత్తా డెకరేషన్,క్యూలైన్,వీడియో,ఫోటోగ్రఫీ,రంగులు వేయడానికి సంబంధించిన టెండర్లతో పాటు 2024 2025సంవత్సరంలో సేకరించిన చీరెలు,బ్లౌజు పీసులు (ఎట్ల వున్నవి అట్లనే) సుమారు 20వేల చీరెలు అమ్ముకునే హక్కుకు టెండర్లు నిర్వహించామన్నారు.ఈ టెండర్లలో విద్యుత్ దీపాలంకరణ కు అజయ్‌కుమార్ తక్కువ టెండర్ రూ 9,70,000లు,పూల డెకరేషన్ యం.రవీందర్ రూ 14,78,270లు,రంగులు వేయడానికి ఎస్.ప్రభాకర్ రూ 15,00,000లుకు టెండర్లు కేటాయించినట్లు ఈ ఓ తెలియజేసారు.ఈ టెండర్ల కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి మధు,ఇన్స్‌పెక్టర్ దేవాదాయశాఖ,సికింద్రాబాద్,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్లు పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న డా. కె. శైలజ

దుండిగల్, మే 7, ప్రభాతవార్త

ప్రొఫెసర్ జయసంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలము, దుండిగల్ గ్రామంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ నుండి విచ్చేసినటువంటి డా. కె. శైలజ రైతులను ఉద్దేశించి వ్యవసాయాలు సాంకేతిక పద్ధతులు, ఆధునిక పద్ధతులు, యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. దీనిలో భాగంగా ఎరువుల యాజమాన్యం, భూసార పరీక్ష ఆవశ్యకత, మట్టి నమూన సేకరణ పద్ధతి, వరిలో నీటి యాజమాన్యంపై వివరించడమే కాకుండ వరిలో యాంత్రీకరణ పద్ధతయిన డ్రిప్ సీడర్ విధానం, రైతు ఉత్పత్తిదారుల సంఘాల గురించి తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ఎస్. యదగిరి ప్రభత్వ పథకాల సరించి వివరించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఎ. రాజు, (పిఏసిఎస్) ప్రాథమిక వ్యవసాయి సహకార సంఘం, కె. శ్రీనివాసులు, మాహా కౌన్సిలర్ ఎ. గోపాల్ రెడ్డి, ప్రగతి శీల రైతులు ఎన్. సదానందరెడ్డి సి. హెచ్ అశోక్, టి. రాజ్ కుమార్, జి. పాండురంగనాథ్, బి. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కని కలిసిన సుదర్శన్ రెడ్డి



సీతక్క వవినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పేట్ బషీరాబాద్, మే 7, ప్రభాతవార్త

తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ని బుధవారం టిపిసిసి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, కర్కల ఉపేందర్ రెడ్డి, కావలి గోపాల్ ముదిరాజ్, మండల సంపత్ కుమార్ గౌడ్‌లు కలిశారు. ఈ సందర్భంగా కార్మికులందరికి తప్పనిసరిగా బిఓసిడబ్ల్యూ వెల్ఫేర్ కార్డు ఉండేల చర్యలు తీసుకోవాలని కోరుతూ టిపిసిసి లేబర్ సెల్, ఐఎన్‌టియూసీ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా కార్మిక చట్టంలో మార్పు తీసుకొచ్చి భవన నిర్మాణ, ఇతర నిర్మాణ యజమానులకు, డెవలపర్స్, కాంట్రాక్టర్స్, బిల్డర్స్‌లకు సంబంధిత శాఖల ద్వారా ప్రత్యేక షరతులు విధించి అర్హులైన ప్రతిఒక్క గృహ నిర్మాణ కార్మికుడికి తప్పనిసరిగా బిఓసిడబ్ల్యూ వెల్ఫేర్ కార్డు ఉండేల చూస్తే కార్మికులకు వారి కుటుంబానికి మీ ద్వారా ప్రభుత్వం ద్వారా మేలు జరుగుతుందని కోరారు. అలాగే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో కార్మిక శాఖ ద్వారా ప్రత్యేక కౌంటర్లు పెట్టి కార్మికులకు లబ్ది చేయగలరని అభ్యర్థించారు. దీనికి మంత్రి సీతక్క స్పందించి ప్రిన్సిపాల్ సెక్రటరీ కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగారాల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం. దానకిషోర్‌తో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ జ్ఞాన వేంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ కార్పోరేటర్లు సాగర్‌గౌడ్, శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు రాఘవులు, నరేష్ కుమార్, నవీన్, శ్రీనివాస్ తదితరుల దృశ్యం.

అపురూప కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జీడిమెట్ల, మే 7, ప్రభాతవార్త

130 సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అపురూప కమ్యూనిటీ హాల్‌ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో అపురూప కాలనీ వాసులతోపాటు సమీప కాలనీవాసులు వారి ఇళ్లలో నిర్వహించుకునే శుభకార్యాలు, పండుగలు, సాంస్కృతిక కార్యకలాపాలకు "అపురూప కమ్యూనిటీ హాల్" చక్కటి వేదిక అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషాచారి, దుర్గారావు, పి ఎస్ ఎన్ రాజు, వల్లభనేని రమణ, పందిరి యాదగిరి, అపురూ ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిప్పారెడ్డి, ఉపాధ్యక్షులు రామకృష్ణారావు, సెక్రటరీ

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

వివి రమణ, జాయింట్ సెక్రటరీ కిష్టారెడ్డి, కోశాధికారి సత్యనారా యణ, సభ్యులు సురేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, సీతా రామ, హనుమంతరావు, అంజయ్య, ఎస్.కె.షఫీ బాబు తదితరులు పాల్గొన్నారు.

మన్యం దొర అల్లూరి వర్ధంతి వేడుకలు

130 సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ చౌరస్తాలో నిర్వహించిన మన్యం దొర అల్లూరి వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, మే 7 ప్రభాతవార్త : ప్రజల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గండిపేట మేయిన్ రోడ్డు విస్తరణ, ట్రాఫిక్ సమస్యలు అలాగే కోకాపేట్ నాలా విస్తరణ వంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఆల్ గేటెడ్ కమ్యూనిటీ అసోసియేసన్ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను, నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డిలను కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఏ ఇబ్బందులున్నా నేరుగా నన్ను సంప్రదించాలని, వీలైనంత త్వరగా సంబంధిత అధికారులతో మాట్లాడి మీ ఇబ్బందులు దూరం చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతోనే నాలుగోమారు ఎమ్మెల్యేగా గెలుపొందానని, వారిచ్చిన అధికారంతో వారి సమస్యలను పరిష్కరిస్తున్నాని తెలిపారు. ప్రజాసేవలో కలిగే సంతృప్తి అనంతమైందన్నారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గండిపేట మేయిన్ రోడ్డు, కోకాపేట్ నాలా సమస్యలను పరిష్కరించాలని ఆల్ గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ అధ్యక్షులు



గండిపేట మేయిన్ రోడ్డు, కోకాపేట్ నాలా సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన ఆల్ గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ సభ్యుల దృశ్యం

ఎమ్మెల్యేను కలిసి కోరారని తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీనివ్వడం మమ్ములను సంతోషానికి గురి చేసిందన్నారు. ప్రజల సమస్యలపై వేగంగా స్పందించే గుణమే వరుసగా నాలుగుమార్లు ప్రకాశ్‌గౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీల అధ్యక్షులు సురేష్‌చంద్ర, శేఖర్‌గౌడ్, నీలేష్ దూబే, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సిహ్మా, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కిరణ్, వసంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్ విజయంపై బిజెపి శ్రేణుల సంబురాలు..

బేగంపేట మే 7,ప్రభాతవార్త

పెహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా ఆపరేషన్ సింధూ పేరిట భారత సైన్యం చేసిన వైమానిక దాడులు విజయ వంతం కావడంతో మహంకాళీ జిల్లా బీజేపీ అధ్యక్షులు భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్యాట్నీ సెంటర్‌లో సంబురాలు నిర్వహించారు. ముందుగా టపాకాయలు పేల్చి,స్వీట్లు పంచుకుని సంతోషాన్ని తెలియజేసారు.ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పారని మహంకాళీ జిల్లా బీజేపీ అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్ అన్నారు.ప్రధాని నరేంద్రమోదీ చెప్పిన మాట ప్రకారమే పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేయడం ఉగ్ర వాదాన్ని అణచివేసే విధంగా చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.భవిష్యత్‌లో భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడే విధంగా వైమానిక దాడులు నిర్వహించారని అన్నారు.అమాయక యాత్రికుల ప్రాణాలను తీసిన ఉగ్రవాదులను ఎట్టి పరిస్థి

,ప్యాట్నీ సెంటర్ లో టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకున్న బీజేపీ శ్రేణులు.

తుల్లో ఉపేక్షించవద్దని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు చీరె సుచిత్రా శ్రీకాంత్,కొంతం దీపిక ,తేలినేని సరళ,సుప్రియా నవీన్‌గౌడ్,మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి,నాయకులు నెమలి ఆనంద్, చీరె సత్యనారాయణ(శ్రీకాంత్),మేకల సారంగా పాణి, సందీప్‌వర్మ,కనకట్ల హరి,శ్రీశైలం గౌడ్,ఆకుల ప్రతాప్,రాజశేఖర్‌రెడ్డి,ఆర్.కృష్ణమూర్తి,ప్రభుగుప్తా,జితేందర్ ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మైనింగ్ కేసులో కడిగిన ముత్యంలా బయటపడ్డ సబితారెడ్డి

- మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

నార్సింగి, మే 7 ప్రభాతవార్త : ఓబులాపురం మైనింగ్ కేసులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కడిగిన ముత్యంలా బయటపడ్డారని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. బుధవారం మణికొండ బిఆర్ఎస్ నాయకులు సబితారెడ్డి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ సబితారెడ్డి తనపై పెట్టిన అక్రమ కేసులకు భయపడకుండా, విచారణ అధికారులకు పూర్తిగా సహకరించి తనపై పెట్టిన అక్రమ కేసులపై న్యాయస్థానం నిర్దోశిగా ప్రకటించడం తమను ఆనందడోలికల్లో ముంచెత్తిందన్నారు. మా నాయకురాలు నిర్దోశి అని మొదటి నుంచి మేము నమ్మామని, ఇప్పుడు న్యాయస్థానం తీర్పుతో లోకానికి తెలిసిందన్నారు. నిజాయతీ, నీతివంతమైన పాలన అందించేందుకు సబితారెడ్డి అహర్నిషలు పని చేస్తున్నారని, ఆమెపై తప్పుడు కేసులు పెట్టి ఇన్నాళ్లు మానసిక క్షోభకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఓబులాపురం మైనింగ్ కేసులో నిర్దోశిగా బయటపడ్డ మాజీ మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మణికొండ బిఆర్ఎస్ నేతలు

ప్రజాక్షేత్రంలో ఉన్న నాయకులు తమపై తప్పుడు కేసులు, ఆరోపణలు వస్తే కోర్టులో తమ నిర్దోశిత్వంను నిరూపించుకోవాలని సూచించారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు స్టేలు తెచ్చుకుంటే తప్పు చేసినట్లే అవుతుందన్నారు. సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ధన్‌రాజ్, నరేందర్, రూపారెడ్డి, అందె లక్ష్మణ్‌రావ్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, విజయలక్ష్మి, రాజేంద్రప్రసాద్, జైరామ్, భానుచందర్, సుమనళిని, రమణమూర్తి తదితరులు ఉన్నారు.

కళలు, సంప్రదాయాలపైనా అవగాహన కల్పించాలి

పురస్కారాలు ప్రదానం చేస్తున్న ప్రముఖ కవి, బాలభవన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ ఎం కె రాము

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: ఉరుకుల పరుగుల జీవితంలో పిల్లలకు కేవలం చదువే కాకుండా మన కళలు, సంప్రదాయాలపైనా అవగాహన కల్పించాలని ప్రముఖ కవి, బాలభవన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ ఎం కె రాము అన్నారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శ్రీ శాంభవి కూచిపూడి ఆర్ట్ అకాడమీ నృత్య ప్రేరణ పురస్కారాలు 2025 ప్రదానోత్సవ కార్యక్రమానికి డాక్టర్ ఎం.కె.రాము ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాలు ప్రదానం చేసి ప్రసంగించారు. కూచిపూడి నాట్యం నేర్చుకోవడం వల్ల ఓపికతో పాటు పిల్లలకి జీవన విధానంలో మార్పులు వస్తాయని, అవి పిల్లలకి చాలా ఉపయోగపడతాయని చెప్పారు. కూచిపూడి నాట్యప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన రొహాలిక, బట్లంకి సాయి శాన్వి, శాన్వి శ్రీపవార్, తన్విలతో పాటు పలువురు చిన్నారులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కాకునూరి సూర్యనారాయణ మూర్తి, నటుడు, క్లాసికల్ డాన్సర్ కౌశిక్ బాబు, గూడెపు నర్సింగరావు, లలితా ధనలక్ష్మి గొల్లపల్లి, శృతి తేజో మూర్తుల, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ దంపతుల హత్య కేసులో వీడిన మిస్టరీ..

వివరాలు వెల్లడిస్తున్న మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి

పేట్ బషీరాబాద్, మే 7, ప్రభాతవార్త

అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి సూర్య నగర్ ప్రాంతానికి చెందిన అల్లి కనకయ్య (70), అల్లి రాజమ్మ (65) గత కొంతకాలంగా ఓ రేకుల ఇంట్లో కిరాయికి ఉంటూ వాచ్మెన్, కూలి పనులు చేసుకుంటూ ఎవరిపై ఆధారపడకుండా వృద్ధాప్యంలో కాలం వెలదీస్తున్నారు. ఈ నెల 4న అర్ధరాత్రి వారు నిద్రిస్తున్న రేకుల ఇంట్లోకి ఓ నిందితుడు చొరబడి వారిని కర్రతో కొట్టి చంపి, వృద్ధురాలు మెడలోని బంగారు పుస్తెలు, వెండి పట్టగొలుసులు, నగదుతో పాటు రెండు సెల్ ఫోన్‌లను దొంగలించి పరారయ్యాడు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి నిందితుడి కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టగా కొన్ని ఆధారాల మేరకు అల్వాల్ మచ్చబొల్లారం కృష్ణా నగర్ కాలనీకి చెందిన చింతకింది అనిల్ (37)ను పట్టుకొని విచారించగా ఈ నేరానికి పాల్పడిన ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చారు. ఈ సమావేశంలో మేడ్చల్ జోన్ అడిషనల్ డిసిపి పురుషోత్తం, పేట్ బషీరాబాద్ ఏసిపి కే రాములు, అల్వాల్ సిఐ రాహుల్ దేవ్, డిఐడి తిమ్మప్ప, సిసిఎస్ మేడ్చల్ సీఐ దాలినాయుడు, ఎస్ఓటి సీఐ శ్యాంసుందర్ రెడ్డితో పాటు ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

సార్థక నామధేయం చిరుకథల చిద్విలాసం కథల సంపుటి : కె.వి.రమణాచారి

నాంపల్లి, మే 7 ప్రభాతవార్త : సాంస్కృతికబ్రహ్మ గుదిబండి వెంకటరెడ్డి సంపాదకత్వంలో సాహితీ కిరణం ప్రచురించిన పోస్ట్‌కార్డు కథలు చిరుకథల చిద్విఆలాసం సార్థక నామధేయమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అభివర్ణించారు. ప్రవృత్తిరీత్య రచయిత అయిన వెంకటరెడ్డి వృత్తిరీత్యా ప్రభుత్వ కమర్షియల్ శాఖలో పనిచేశారు కనుక ఇలాంటి పేర్లుపెట్టడం చిద్విలాసమేనని చమత్కరించారు. జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాలయంలో సంస్థ అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డి నిర్వహణలో ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన జరిగిన ఈ గ్రంథావిష్కరణకు డా. కె.వి.రమణాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి గౌరవ అతిథులు సి.రామకృష్ణ, లంక లక్ష్మీనారాయణ, పొత్తూరి సుబ్బారావు, వడ్లకొండ వెంకటరావు, రచయిత గుదిబండి వెంకటరెడ్డి తదితరులతో కలిసి చిరుకథల చిద్విలాసం-పోస్ట్‌కార్డు కథలు గ్రంథాన్ని ఆవిష్కరించి రచయితను ఘనంగా సత్కరించి అభినందించి వడ్లకొండ వెంకటరావుకు సన్మానించి తొలిప్రతిని అందించి అంకితోత్సవం కావించి ప్రసంగించారు. ఇందులో

చిరుకథల చిద్విలాసం గ్రంథావిష్కరణ కావిస్తున్న రమణాచారి, ఓలేటి, లంక, గుదిబండి, పొత్తూరి తదితర అతిథులు

కథలు వ్రాసిన రచయితలు అంశానికి అనుగుణంగా తమ కథలను చక్కగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. పాల్గొన్న రచయితలు ఎంతరో సుప్రసిద్ధులు ఉండడం మరీ విశేషమని తెలిపారు. ఈ సందర్భంగా కొన్ని కథలను రమణాచారి ఉటంకించారు. సభకు ముందు సంగీత గురువు కె.సుప్రియ చక్రవర్తి, శిష్యబృంద సంగీత కార్యక్రమం ఆహుతులకు వీనులవిందు చేసింది.

జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించడమే మా లక్ష్యం

-టికెట్‌లు ఎవరికి వచ్చినా అందరూ కలిసి పనిచేయాలి
-కాంగ్రెస్ నేత సి.ఎ వేణుగోపాలస్వామి

హైదరాబాద్, మే 7,ప్రభాతవార్త:

త్వరలో జరిగే జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ నేత సి.ఏ వేణుగోపాల్ అన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మేరకు బుధవారం సోమాజిగూడలోని మెరిక్యూర్ హోటల్‌లో ఖైరతాబాద్ కాంగ్రెస్‌నేత మాజీ కార్పొరేటర్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హిమాయత్‌నగర్ డివిజన్ కార్యదర్శులు సమావేశానికి వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అన్ని డివిజన్ల ప్రజలకు తెలియజేస్తూ ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలన్నారు. ప్రతి బూత్ ఇంచార్జ్ పది మంది కార్యకర్తలను తయారు చేసి ప్రజల్లో మమేకమయ్యేటట్లు చూడాలన్నారు. పార్టీ కోసం పనిచేస్తే కార్పొరేటర్, అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు పోటీ చేయాలనేది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని అధిష్టాన నిర్ణయం మేరకు ముందుకు సాగాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాలస్వామి, రాజుయాదవ్ తదితరులు

మాజీ కార్పొరేటర్ రాజుయాదవ్ మాట్లాడుతూ అధికారం ఎక్కడ ఉంటే అక్కడికి వచ్చే వసల నేతలే కాంగ్రేస్‌కు శాపంగా మారారని వారితోనే పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. ఇనాళ్లు పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని ఖైరతాబాద్ నియోజకవర్గంలో అన్నిడివిజన్లలో కాంగ్రెస్ జెండా ఎగరేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాసిర్, గోకుల కళ్యాణ్, శ్రీరామ్, యాసీన్ ,శ్రీనాథ్, మెహతా, భక్తియార్, రాజ్‌కుమార్, అప్పర్‌ఖాన్, వెంకటేష్, నాసిర్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

పేట్ బషీరాబాద్, మే 7, ప్రభాతవార్త

132 జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో గ్రేస్ క్యాన్సర్ హౌండేషన్, బైబిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యశిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఈ వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ పాస్టర్ చిట్టి బాబు, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నదీమ్ రాయ్, ఎల్లా గౌడ్, విజయ్ హరీష్, శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ, పందిరి యాదగిరి, అయోధ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యేసు, ఉపాధ్యక్షులు ఉమేష్ సింగ్, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు బాల్ రాజ్ గౌడ్, సోమనర్సయ్య, మహిళా నాయకురాలు నర్మదా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీకారానికి చిహ్నమే ఆపరేషన్ సింధూర్ : వెంకటేష్ గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, మే 7, ప్రభాతవార్త

పహల్గామ్ బాధిత మహిళల

కాంగ్రెస్ నిబద్ధతతో పనిచేస్తుంది :ఎమ్మెల్యే శ్రీగణేష్



కళ్యాణ లక్ష్మి చెకు్కలను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,మే 7 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 36 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ 10 యేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు బల్వంత్ రెడ్డి, అరవింద్ యాదవ్ పాల్గొన్నారు.

భారత సైన్యానికి అభినందనలు తెలిపిన భానుక నర్మధ

3వ వార్డు సిఖ్ విలేజ్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీకి జేజేలు పలుకుతున్న బిజెపి శ్రేణులు బానుక నర్మధ, బి.ఎన్.శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్,మే 7 ప్రభాతవార్త: ఉ గ్రవాద స్థావరాలపై భారత ఎసైన్యం జరిపన దాడిపై సంతోషం వ్యక్తం చేస్తూ బిజెపి మహంకాలి జిల్లా అధికార ప్రతినిధి బిఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం కంటోన్మెంట్ 3వ వార్డు సిఖ్ విలేజ్ చౌరస్తా శివాజీ చౌక్ వద్ద నిర్వ హించిన కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మధ మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగ్రవాదంతో జరుపుతున్న దాడుల్లో కీలకపాత్ర పోషిస్తున్న భారత సైన్యానికి అభినందనలు తెలుపుతూ సెల్యూట్ చేశారు.

కెపిహెచ్‌బి కాలనీ 5వ ఫేస్ సమస్యలపై ఎంపికి వినతి



ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సొసైటీ సభ్యులు

కెపిహెచ్బి కాలనీ, మే 7 ప్రభాతవార్త:
కూకట్‌పల్లిలోని కెపిహెచ్బి డివిజన్ ఐదవ ఫేస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీ వారు కాలనీలో ఎదుర్కొంటున్న పలు సమస్యలు మౌలిక సదుపాయాల పరిష్కారానికై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులతో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తక్షణమే సిఫార్సులు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ముక్కంటి, ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, సభ్యులు వివి రావు, డివిఎస్ రాజు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీవాసవీమాత : ఎమ్మెల్యే తలసాని

ఆవుల మంద లోని వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మ వారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న తలసాని.

బేగంపేట మే 7,ప్రభాతవార్త
ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీవాసవీ మాత అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.వాసవి మాత జయంతి సందర్భంగా బుధవారం రాంగోపాల్‌పేట డివిజన్ లోని ఆవుల మందలో ఉన్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మ వారి ఆలయంలో అమ్మ వారికి తలసాని పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఎమ్మెల్యే తలసానిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి మల్లిఖార్జున్‌గౌడ్,అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్,బీఆర్ఎస్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,ఆకుల హరికృష్ణ,ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలేందర్, సెక్రటరీ తమ్మి వెంకటేష్,మనుసాని శరత్ బాబు,సోమా ఆనంద్ కుమార్,నాయకులు లక్ష్మీపతి,ప్రేమ్‌కుమార్, చంద్రప్రకాష్, రాజు, జనార్ధన్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజ సమస్యల పరిష్కారమే ప్రదాన లక్ష్యం
-ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చెట్టుకూలిన ప్రదేశాన్ని తిలకిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త:
ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గత రాత్రి తీవ్ర గాలిదుమారం కారణంగా గాంధీనగర్ జగదాంబ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో భారీ వృక్షం కూలిపోయిన కారణంగా, రెండు విద్యుత్ స్తంభాలు, అదేవిధంగా విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ తీవ్రంగా దెబ్బతినడంతో కొన్ని గంటల పాటు విద్యుత్తు సరఫరాలో తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. స్థానికులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి. యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని జిహెచ్ఎంసి, విద్యుత్ అధికారులను ఆదేశించారు. సిపిడిసిఎల్ ఇందిరా పార్క్ ఏడి సంపత్ కుమార్, గాంధీనగర్ ఇంచార్జ్ ఏఈ సంతోష్ ఆనంద్ లు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని మరమ్మత్తులు చేపట్టి యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా ను పునరుద్ధరించారు. అనంతరం ఘటనాస్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వారికి సేవలను అందించడం జరుగుతుందన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

త్రిశక్తి రూపిణీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

పేట్ బషీరాబాద్, మే 7, ప్రభాతవార్త
త్రిశక్తి రూపిణీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రిశక్తి స్వరూపిణీ అయిన శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ జననం ధర్మం, అహింస, సత్యం, స్త్రీ గౌరవానికి ప్రతీక అని తెలిపారు. అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సంతోషంగా, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. 132 జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు మాధవ రెడ్డి, రమాచార్యులు, నిర్వాహకులు బిక్షపతి గుప్తా, యోగేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, వెంకటేశం గుప్తా తదితరులు ఈ వేడుకలను నిర్వహించారు. అలాగే 130 సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్‌లో నిర్వహించిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జయ ప్రకాశ్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఆర్.సంతోష్ కుమార్ గుప్తా, జాయింట్ సెక్రటరీ వి.శ్రీనివాస్ రావు గుప్తా, ట్రెజరర్ అశోక్ కుమార్ గుప్తా తదితరులు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు బల్ రామ్ రెడ్డి, గుబ్బాల లక్ష్మీనారాయణ, దుర్గ రావు, శ్రీనివాస్ రాజు, దుబాయ్ శ్రీను, శేషు, శేషాచారి, వెంకటాద్రి నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మీ, బిఆర్ఎస్ జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలి : జంపనప్రతాప్

న్యూ సిటీ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో రథ షెడ్డు పనులను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్,సుమంత్ రెడ్డి

కంటోన్మెంట్,మే 7 ప్రభాతవార్త: ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ప్రముఖ వ్యాపార వేత్త సుమంత్‌రెడ్డి సహకారంతో బుధవారం బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న రథం షెడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ భక్తుల ఇల వేల్పులు, కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి ఆలయానికి సుమంత్ రెడ్డి రథం చేయించడం అభినందనీయమన్నారు. ఇలాంటి దాతలు ఆలయాల అభివృద్ధికి సహకరిస్తే స్వామి వారి దీవెనలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, లక్ష్మణ్, రాంమోహన్ రావ్, నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి

అల్లూరి సీతారామరాజుకు నివాళులు అర్పిస్తున్న సతీష్ రావు

కెపిహెచ్బి కాలనీ, మే 7 ప్రభాతవార్త:
మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి వేడుకలు క్షత్రియ యూత్ ఫెడరేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉషా ముళ్ళపూడి కమాన్ దగ్గర ఉన్నటువంటి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి వారిని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రజకులను బిసిఎ నుంచి ఎస్సీ జాబితాలో చేర్చాలి : నవ్య

నిజాంపేట్, మే 7, ప్రభాతవార్త
దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే రజకులకు (దోబి) ఒకే రిజర్వేషన్ ఉండాలి కానీ భిన్న రిజర్వేషన్ ఉండటం చేత ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు తలెత్తుతాయని అఖిల భారత ధోబి మహాసంగ్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పి.నవ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ, బిజెపి పార్టీ 2018 మేనిఫెస్టో, యువగళం పాదయాత్రలో చంద్రబాబు నాయుడు మాటలను, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత పలువురు ఎస్సీ రిజర్వేషన్‌పై స్పందించిన వారి వారి మాటలను నిలబెట్టుకోవాలని కోరారు. రజకుల ఎస్సీ రిజర్వేషన్ కొరకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా నవ్య తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కె.పి వివేకానందని కలిసిన మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్

నిజాంపేట్, మే 7, ప్రభాతవార్త
ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. బుధవారం 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఎమ్మెల్యే కె.పి వివేకానందని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోని వాకింగ్ ట్రాక్, లైబ్రరీ బిల్డింగ్, బస్తీ దావకాన, రోడ్డు ప్యాచ్ వర్క్, ఓపెనింగ్ జిమ్స్ ఎస్ఎన్‌డీపీ నాలా వల్ల బ్లాక్ అయినా మంజీరా పైప్ లైన్ రిపేర్ సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బద్రి, డెవలప్మెంట్ అధ్యక్షులు కృష్ణయ్య, రమణ పాల్గొన్నారు.

నారాయణగూడలో అగ్నిప్రమాదం

హైదరాబాద్,మే7, ప్రభాతవార్త: నగరన నడిబొడ్డున నారాయణగూడలో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఫ్లైఓవర్ పక్కన ఇండియన్ బ్యాంకులో మంటలు ఎగిసిపడుతుండగా రాకపోకలు సాగించే వాహనదారులు పోలీసులు, అగ్నిమాపకసిబ్బందికి సమాచారం అందించారు. దీంతో హుటా హుటిన ఫైర్ఇంజిన్ ఘటనస్థలానికి చేరుకొని సిబ్బంది చర్యలు చేపట్టారు. అయితే అప్పటికే ఫర్నిచర్, ముఖ్యమైన బ్యాంక్ లావాదేవీల పత్రాలు అగ్గికి బూ డిదయ్యాయి. కొంత నగదు కూడా ఉన్నట్లు బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. షార్ట్‌సర్క్యూట్‌తోనే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు

ఘనంగా బోనాల పండుగ



బోనాల వేడుకల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ

నిజాంపేట్, మే 7, ప్రభాతవార్త
191 ముత్యాలమ్మ ఆలయం నందు బుధవారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలంతా అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, సిహెచ్ మంజునాథ్, వి లక్ష్మి, కె కాల్ అప్ప, వెంకటేష్, మాయవ కుమార్, దేవరాజ్, శివప్ప, శ్రీనివాస్, రవి, శివ, చిన్న, అరుణ్ పాల్గొన్నారు.

మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించి వేయాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

పేట్ బషీరాబాద్, మే 7, ప్రభాతవార్త
మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించి వేయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే స్పందిస్తూ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మానవాళికి నష్టం కలిగించే ఏ ఉన్మాదం, ఉగ్రవాదం లాంటి ఏ చర్య అయినా కూకటివేళ్ళతో పెకిలించి వేయాలన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పనంగా పెట్టి వీరోచితంగా పోరాడిన భారత సైన్యానికి అండగా ఉందామని పిలుపునిచ్చారు. భారతీయుడైనందుకు గర్విస్తున్నాను అంటూ జైహింద్ తెలిపారు.

భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం

ప్రసంగిస్తున్న బిఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.మల్లేశం, చిత్రంలో బిఎంయు సంఘటన్ కార్యదర్శి ఏ.శంకర తదితరులు

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు బిఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.మల్లేశం, బిఎంయు సంఘటన్ కార్యదర్శి ఏ.శంకర్ అన్నారు. బుధవారం గాంధీనగర్‌లోని జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌లో భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్(బిఎంయు)ఆధ్వర్యంలో బిఎంయు సంఘటన్ కార్యదర్శి ఏ.శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్. మల్లేశం, బిఎంఎస్ సీనియర్ నాయకుడు,రాంమోహన్ జీ, బి ఎం యు అధ్యక్షుడు రాజేశ్వర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో తిరిగి బిఎంయులో ఇతర యూనియన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నంద కిషోర్, మల్లికార్జున, దిలీప్ కుమార్, రామాంజనేయులు, నర్సింగరావు, సత్యనారాయణ, జంగయ్య, అక్బర్, యాదయ్య చేరారు. జిహెచ్ఎంసిలో రామ్ కి గుత్తాధిపత్యాన్ని ఇంకా కొనసాగిస్తోందని మండిపడ్డారు. జిహెచ్ఎంసి లో కార్మిక, ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నా ఎవరూ పట్టించుకున్న పాపానపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్. మల్లేశం మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని బిఎంయూ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎంయు నాయకులు కృష్ణ, సుదర్శన్ , జాబ్రి తదితరులు పాల్గొన్నారు

అంగరంగ వైభవంగా కన్యకా పరమేశ్వరీ సమేత నగరేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్టోత్సవం

అల్వాల్, మే 7 ప్రభాతవార్త: అల్వాల్ సాయి సూర్య ఎన్‌క్లేవ్‌లో సవపరివార కన్యకా పరమేశ్వరీ సమేత నగరేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్టోత్సవం అంగరంగ వైభవంగా సాగుతోంది. నాలుగవ రోజు గురువారం ఆధివాసంగ హోమములు, ఆధివాస ఉత్థాపన, ప్రాతకాల పూజ, నిత్య బలి ప్రధానం, విగ్రహములకు అభిషేకం, చండీ హోమం, వాసవి మాత జయంతోత్సవాలు జరిగాయి. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం తపస్య డ్యాన్స్ అకాడమీ వారిచే భరత నాట్య ప్రదర్శన జరిగింది. వేద పండితులు శాస్త్రోక్తంగా ప్రతిష్టకు సంబంధించిన క్రతువును నిర్వహిస్తున్నారు.

తూనికలు కొలతల శాఖలో ఆన్లైన్ సేవలను వెంటనే పునరుద్ధరించాలి

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: తూనికల కొలతలు శాఖలో మీసేవ ద్వారా కొనసాగుతున్న ఆన్లైన్ సేవలను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరర్స్ డీలర్స్ అండ్ రిపేరర్స్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ(తాండార్) అధ్యక్ష ,ఉపాధ్యక్షులు రబ్బానీ, గిరిధర్ లు డిమాండ్ చేశారు. బుధవారం గాంధీనగర్ తూనికలు కొలతల రాష్ట్ర కార్యాలయం ముందు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈజీ వే బిజినెస్ కొరకు రాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టినటువంటి ఆన్లైన్ బిజినెస్ మొత్తం మీసేవ ద్వారా చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.గత 8 నెలల నుంచి మీ సేవలో కొత్త లైసెన్స్, లైసెన్స్ రెన్యువల్ ఇతర కార్యక్రమాలు నిలిచిపోయాయని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. అదేవిధంగా వ్యాపార స్థలము మార్చుటకు గాని ,తయారు చేయు వస్తువులు అదనముగా చేర్చుటకు,. ఉద్యోగస్తులను మార్చుటకు కానీ ఆన్లైన్ ద్వారా సమస్యలను విన్నవించుకొనుటకు సదుపాయములు లేకపోవడం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తాము టెండర్లలో పాల్గొన్న లేకపోవడం మన రాష్ట్రానికి కూడా న

ష్టం జరుగుతుందని వివరించారు.పౌరసరఫరాల శాఖ కమిషనర్, తూనికలు కొలతలు శాఖ కంట్రోలర్ డీఎస్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. అయినా ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. కాగా సమస్య పరిష్కారం కోసం శాఖ మీ సేవ వారితో సమావేశం ఏర్పాటు చేసినా మీసేవ సంబంధించిన అధికారులు ఎవరు రాలేదని తెలిపారు.కావున త్వరగా మీసేవ ద్వారా ఉన్నటువంటి ఇబ్బందులన్నీ సరి చేయవలెనని మనవి చేశారు. లేనిపక్షంలో ప్రధాన కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు.అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏవి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి అజిత్ గుప్తా, భాస్కర్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పాకిస్తాన్, బంగ్లాదేశీయులను బహిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

తార్నాక, మే 7 ప్రభాతవార్త : హైదరాబాద్‌లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీయులు, బాంగ్లాదేశియులను బహిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకవాలని కోరుతూ బిజేపీ నాయకులు బుధవారం జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జి.భరత్ గౌడ్ బిజెపి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు జి.భరత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయుల అనుమానిత ఉనికిపై మీ తక్షణ దృష్టిని సారించాలని కోరారు. అక్రమ నివాసితులు అనుమానం ఉన్న ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఆధార్ కార్డులు, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, ప్రయాణ పత్రాలు. నివాస స్థితి వంటి గుర్తింపు యొక్క సరైన ధృవీకరణ తప్పనిసరిగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ఆపరేషన్ సింధూర్ కాశ్మీర్ ఆక్రమిత ప్రాంతంలో పాకిస్తానీ ఉగ్రవాదులను మట్టి కరిపించిన భారత్ సైనికులకు సెల్యూట్ చేసి సికింద్రాబాద్ పాట్నీ సెంటర్ వద్ద పటాకులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. జాతీయ జెండాలతో బీజేపీ జెండాలతో

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రాన్ని అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆనందోత్సవాలు జరుపుకున్నారు. భారత్ మాతాకీ జై నరేంద్ర మోడీ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శివాజీ, పూస రాజు, కార్పొరేటర్లు కొంతం దీపిక నరేష్, చీర సుచిత్ర శ్రీకాంత్ ,కేతినేని సరళ, సుప్రియ నవీన్ గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, శ్రీశైలం గౌడ్, రామ్ రెడ్డి, భాస్కర్ గిరి, శారద మల్లేష్, ప్రకాష్ గౌడ్, నెమలి ఆనంద్, ప్రభు గుప్తా, జయపాల్ రెడ్డి, రఘునాథ్, విద్యాదేర్ రెడ్డ్, సందీప్, ప్రతాప్, తదితరులు పాల్గొని విజయోత్సవాల్లో సంబరాలు చేసుకున్నారు.

శ్రీవాసవి ఆశీస్సులతో ఆర్యవైశ్య అభివృద్ధి : జూలూరు విజయ్‌కుమార్‌గుప్తా

కుత్బుల్లాపూర్, మే 7 ప్రభాతవార్త
ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవి ఆశీస్సులతో ఆర్యవైశ్యులు సమాజంలో ఆర్థిక, సామాజిక అభున్నతి చెందుతున్నారని, చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జూలూరు విజయ్‌కుమార్‌గుప్తా అన్నారు. గురువారం చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, యువకులు, ముహిళల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ మాత జన్మదిన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హెచ్ఎంటి వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణ నుండి ఐడిపిఎల్ కాలనీ చౌరస్తావరకు సూమారు వందబైకులతో యువకులు బైకులపై జై వాసవి, జైజై వాసవి అంటూ నినాదాలుచేస్తూ కాషాయజెండాలతో నినాదాలు చేస్తూ పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవ

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు విద్యాసంస్థలు పాటుపడాలి

: డాన్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వసీ ఉర్ రెహ్మాన్

గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న వసీ ఉర్ రెహమాన్ తదితరులు

మలక్ పేట, మే 7, ప్రభాతవార్త : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు విద్యాసంస్థలు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాన్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వసీ ఉర్ రెహ్మాన్ అన్నారు. మలక్ పేట్ లోని డాన్ హై స్కూల్ లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆలోచనలను పెంపొందించి, నూతన ఆవిష్కరణల కోసం విద్యార్థులతో ప్రయోగాలు చేయించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంటుందన్నారు. ఇప్పటికే రోబోటిక్స్, కృత్రిమ మేధస్సులో విద్యార్థులకు శిక్షణ కల్పిస్తున్న డాన్ విద్యాసంస్థ, ఆరవ తరగతి నుంచే ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సులను ప్రారంభించిందన్నారు. అయితే 202526 విద్యా సంవత్సరం నుంచి డాన్ విద్యా సంస్థకు చెందిన విద్యార్థులకు ఉచితంగా ఈ ఫౌండేషన్ కోర్సులను ప్రదానం చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. విద్యార్థుల్లో గల ప్రతిభను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు నిరంతరం టాలెంట్ టెస్టులను కూడా నిర్వహించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ఐఐటి, నీట్ తో సహా పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. విశ్వవ్యాప్తంగా విద్యాధనమే ఉన్నతమైందని, దీంతో ఎలాంటి శిఖరాగ్రాలనయినా అధిరోహించవచ్చన్నారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందనే విషయాన్ని ఏనాడు మరిచిపోవద్దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇదారే మీలియా చైర్మన్ రషీద్ అహ్మద్, అరిఫా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి : ఎమ్మెల్యే

జిహెచ్ఎంసి. కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

వనస్థలిపురం. మే.7.ప్రభాతవార్త. ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని పలు కాలనీలలో అంతర్గత సి.సి. రోడ్లు, బి.టి.రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం జి.ఎచ్.ఎం.సి. కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని బి.యన్.రెడ్డి.నగర్, ఎస్.కె.డి.నగర్,సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ,సచివాలయనగర్,హారహారపురం, వైదేహినగర్ నార్త్ కాలనీ,సాయిరాం నగర్ కాలనీ,విజయపురి కాలనీ ,గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీ ఫేస్ 2,4 తదితర కాలనీలలో అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణం తో పాటు, శివసింధూ చౌరస్తా నుండి మెడికల్ అండ్ హెల్త్ కాలనీ వరకు బి.టి.రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కమిషనర్ కు వివరించారు. పై ప్రతి పాదనలకు స్పందించిన కమిషనర్ త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని తెలిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలన

మల్కాజిగిరి మే7,ప్రభాతవార్త : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆనంద్ బాగ్ లో గల అష్టబూజా దేవి ఆలయం నుండి బాలాజీ అపార్ట్మెంట్స్ వరకు సి సి రోడ్ నిర్మాణానికి 17 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. రోడ్డు ప్రారంభం సందర్భంగా కాలనీ వాసులు తో కలిసి పరిశీలించారు. రోడ్డు ఎమ్మెల్యే శాంక్షన్ చేసినందుకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుధాకర్ శర్మ, ఆనంద్‌బాగ్ అస్సో అధ్యక్షులు మురళి కృష్ణ,శ్రీధర ఎంక్లేవ్ శాస్త్రి, శ్రీనివాస్,సుబ్రహ్మణ్యం,రవీంద్ర,గీత,సత్య మరియు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సతీష్,శ్రీకాంత్, జనార్దన్, బంటి, నవీన్,కోటేశ్వర,బాబూ,రాజు తదితరులు పాల్గొన్నారు.

హారహారపురం, విజయపురి కాలనీలలో సమస్యలు పరిష్కరించండి

ఎంపి ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం. మే.7.ప్రభాతవార్త. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లోని హారహారపురం, విజయపురి కాలనీలలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఆయా కాలనీల నూతన కార్యవర్గ ప్రతినిధులు బుధవారం బి.యన్.రెడ్డి.నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్న ఎం.పి. త్వరలోనే డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి.సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, విజయపురికాలనీ ఫేస్ 1.అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, హారహారపురం అధ్యక్షుడు శంకర్ గౌడ్,డివిజన్ బి.జె.పి.అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు,సందీప్ రెడ్డి మురళీకృష్ణ, నరేషకుమార్, పృథ్వి, సత్యయ్య,సాయి గోపాల్, వేణుగోపాల్ రెడ్డి, వెంకటరమణ, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోడుప్పల్ శ్రీ మాతా నిమిషాంబదేవి ఆవిర్భావ మహోత్సవం

బోడుప్పల్, మే 7 ప్రభాతవార్త ; అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి ఆదిపరాశక్తి, నిమిషములో కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లి, మొక్కితే కరుణిస్తుంది, కోరితే వరమిస్తుంది,16 ప్రదక్షిణలు చేస్తే నీడై నిలుస్తుంది . భక్తుల పాలిట కొంగు బంగారమై అమ్మలనుగన్న శ్రీ మాతా నిమిషాంబదేవి ఆవిర్భావ మహోత్సవం పురస్కరించుకొని విశేష అలంకరణలో అమ్మవారు దేదిప్యమానంగా వెలుగు దివ్యల కాంతులతో ఉజ్జ్వలంగా ప్రకాశిస్తూ సర్వ మంగళ స్వరూపిణిగా సకల భువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవతగా ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను తన భక్తులకు వరాలుగా అందిస్తూ కోటి దివ్య కాంతులతో కరుణాకటాక్షాలను ప్రసాదిస్తూ దర్శన భాగ్యం కల్పించడం జరిగింది. ఉదయం విఘ్నేశ్వర పూజ , పుణ్యాహవాచనం అనంతరం అమ్మవారికి పంచామృత, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, విశేష అలంకరణ, భక్తులచే సామూహిక చండీ హోమం, మహిళమణులచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించడం జరిగింది. అనంతరం పంచ హారతి, నీరాజనం, మంత్రపుష్పము ఆశీర్వచనములు, తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది. భక్తులందరికీ సామూహిక భోజన కార్యక్రమలు నిర్వహించడం జరిగింది. అమ్మవారిని దర్శంచుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.



బోడుప్పల్లో కొలువై న శ్రీ మాతా నిమిషాంబదేవి

ఆలయ చైర్మన్ శ్యామరౌతు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు కె. అశోక్ కుమార్, సంగు శ్రీనివాస్, కోశాధికారి ఎన్. రమేష్ , రాష్ట్ర నకాష్ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిచెర్ల శ్రీనివాస్ రావు ట్రస్ట్ ధర్మకర్తలు బి. హిమచందర్, డి. నర్సింగ్ రావు, ఎమ్. శ్రీనివాస్ రావు, ఎమ్. సాయి బాబా (శ్యామ్), డి. సతీష్, రామగిరి శ్రీకాంత్, ఎన్. శ్రీకాంత్, ఎన్ . రామకృష్ణ,, వై. చంద్రశేఖర్, ఎన్. మోహన్, ఎస్. గౌరి శంకర్, డి. రామక్రిష్ణ, ఎన్. శ్రీధర్, వెంకట్ రాజారావు, కె. ప్రవీణ్ కుమార్, డి. నరేష్, వై. సత్యనారాయణ ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ, అర్చకుడు ఉమకాంత్ శర్మ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి యజ్ఞ మహోత్సవం

రామంతాపూర్, మే 7 ప్రభాతవార్త : శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామంతాపూర్ శ్రీనివాసపురంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. ఆలయ కమిటి అధ్యక్షుడు బైరోజు రామస్వామిచారి, ప్రధాన కార్యదర్శి యాలాల వెంకటేశంచారి, కోశాధికారి వేములవాడ నరసింహాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవ సమాధి అయి 332వ సంవత్సరాలు అయిన సందర్భంగా లోక కల్యాణం కోసం సమస్త జీవకోటి మనుగడకు ఆరాధన మహోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విశ్వబ్రహ్మణులంతా ఐక్యంగా ఉండి ప్రతి ఏటా ఉత్సవాలు చేసుకుంటున్నారని, వారికి తగు సహకారం అందిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతం, స్వామి వారికి అభిషేకం, గణపతి పూజ, యజ్ఞ మహోత్సవం, ఆరాధన ఉత్సవాలు, తీర్థప్రసాద వితరణ, ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఉపాధ్యక్షులు వడ్ల సిద్దిరాములుచారి, రామోజు నరసింహాచారి, కర్నకంటి అశోక్‌చారి, పగిడోజు వెంకటచారి, సుంకోజు నారాయణచారి, కొడపర్తి గోపీచారి, సుంకోజు శ్రీనివాసాచారి, ఎర్రోజు బ్రహ్మచారి, ఎం.వేణుచారి, కార్యదర్శులు చెన్నోజు శంకరాచారి, పాములపర్తి నరేందర్ చారి, పుల్లూరి పద్మాచారి, గుంటోజు భీష్మాచారి, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మధన్‌మోహన్‌చారి, లాలుకోట వెంకటచారి, చింతోజు శ్రీనివాసాచారి,బిఆర్ఎస్ నేత గంధం నాగేశ్వర్‌రావు పలువురు విశ్వకర్మ సంఘం నేతలు పాల్గొన్నారు.

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

బోడుప్పల్ ప్రధాన రోడ్లకు మహర్ధశ

- హెచ్ఎండిఏ నుండి 33 కోట్ల నిధుల విడుదల

- ప్రధాన రోడ్లను పరిశీలించిన హెచ్ఎండిఏ , మున్సిపల్ అధికారులు,నాయకులు

బోడుప్పల్, మే 7 ప్రభాతవార్త; మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలితంగా బోడుప్పల్ కు మహర్ధశ పట్టింది. బోడుప్పల్ ప్రధాన రోడ్లను సుందరీకరణ చేయడానికి హెచ్ఎండిఏ అధికారులు, సిద్ధమైయ్యారు. హెచ్ఎండిఏ నుండి 33 కోట్ల నిధుల విడుదల చేయడం. బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ లోని ప్రధాన రహదారులను హెచ్ఎండిఏ ఈ ఈ శ్రీనివాస్, హెచ్ఎండిఏ ఏ ఈ విశ్వతేజ, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ శైలజ , మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పరిశీలించారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు వరంగల్ జాతీయ రహదారి నుండి బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వరకు గల ప్రధాన రహదారి వెడల్పు , బిటి రోడ్డు కొరకు 4 కోట్ల 70 లక్షలు.మున్సిపల్ కార్యాలయం నుండి చెంగిచెర్ల చింతల చెరువు వరకు రహదారి వెడల్పు , బిటి రోడ్డు కొరకు 14 కోట్ల 60 లక్షలు.అంబేద్కర్ విగ్రహం నుండి చిలుకా నగర్ వరకు రహదారి వెడల్పు , బిటి రోడ్డు కొరకు 10 కోట్ల 45 లక్షలు.మల్లికార్జున స్వామి దేవాలయం నుండి మల్లాపూర్ రహదారి వెడల్పు , బిటి రోడ్డు కొరకు 4 కోట్ల 70 లక్షలు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , కమీషనర్ శైలజ,డి ఈ చిరంజీవి, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్ , బింగి జంగయ్య యాదవ్ , కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, చీరాల నర్సింహ్మ, భూక్య సుమన్ నాయక్ ,సీనియర్ నాయకులు పుల్లకండ్ల జంగారెడ్డి పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో రోడ్డు మార్కింగ్ పనులు పర్యవేక్షిస్తున్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కమిషనర్ శైలజ తదితరులు

గణేష్ టెంపుల్ పాలకవర్గం పై చర్యలు తీసుకోవాలి : కాలనీవాసులు

వనస్థలిపురం. మే.7.ప్రభాతవార్త. వనస్థలిపురం లోని గణేష్ దేవాలయ పాలకవర్గం పై అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయని, వాటి మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ వనస్థలిపురం ఫేస్1.2నివాసులు స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి ని బుధవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి గణేష్ టెంపుల్ పాలకవర్గం లో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటి రద్దు అయిన సమయంలో కె.లక్ష్మయ్య, సోమ సుందరం,జగదీష్ కుమార్ లు కాలనీవాసుల సమక్షంలో జరిగిన తీర్మానానికి కట్టుబడి, ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి పాలకవర్గం లో మార్పు జరగాలన్నారు. కానీ ఇంత వరకు ఎలాంటి మార్పు జరుగలేదు. అదేవిధంగా పాలకవర్గంలో వనస్థలిపురం ఫేస్1.2.కు సంభందించిన నివాసులు ఉండాలని తీర్మానం చేశారు. అదేవిధంగా ఆలయానికి సంబంధించిన లావాదేవీలు పాలకవర్గం కాలనీవాసులకు జవాబుదారిగా ఉండాలి. అలాంటిది జరగడం లెదు. కార్పొరేటర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ రఘుపతి రెడ్డి,కృష్ణా రెడ్డి, పాండు రంగారెడ్డి, సాయి కిరణ్ గౌడ్,సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరప్ప,రత్నాకర్, శోభ,హనుమంతరావు, అల్వాల్ రాం రెడ్డి, పురుషోత్తం, మురళి చారి, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వనస్థలిపురం నివాసులు.

సింధూరం ఆపరేషన్ సక్సెస్‌తో బిజెపి సంబరాలు

ఎల్‌బినగర్, మే 7 ప్రభాతవార్త: కాశ్మీర్ పెహెల్గంలో జరిగిన ఉగ్రదాడిపై ప్రతీకారం తీర్చుకుంటు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వంలో భారత ఆర్మీ ఆపరేషన్ సింధూరం విజయవంతం చేయడంతో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి పాల్గొని జాతీయ జెండాలు పట్టుకొని మిఠాయిలు పంపిణీ చేసి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో శత్రు దేశం పాకిస్తాన్ మీద ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మంచి రాజేష్, సుందర్ నారాయణ, సంగ్రామ్, మహేష్, సత్యనారాయణ, మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవసరం

ఎల్‌బినగర్, మే 7 ప్రభాతవార్త: వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశంలో జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్ ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ భారత దేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎలక్షన్‌పై దేశ ప్రజల నుంచి అపూర్వ మద్దతు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లయ, వజీర్ కుమార్, నీరంకి రవి, సుందర్ నారాయణ, సంగ్రామ్, సాయిగౌడ్ పాల్గొన్నారు.

కొత్త బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయండి

రామంతాపూర్, మే 7 ప్రభాతవార్త : రామంతాపూర్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్త బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా వైద్యాధికారి డా.ఉమాగౌరిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బస్తీ ప్రజలకు ఆరోగ్యకరమైన సేవలు అందించేందుకు అన్ని వసతులతో కూడిన భవనం సిద్ధంగా ఉందని, రాజేంద్రనగర్‌లో కొత్త బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత బండారు వెంకట్రావ్, రేవు నరసింహా, సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, పడిగం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులు నిబంధనలు పాటించాలి : ఎంవిఐ రవీందర్‌రెడ్డి

ఉప్పల్, మే 7 ప్రభాతవార్త : స్కూల్ బస్సు డ్రైవర్లు నిబంధనలు పాటించాలని ఉప్పల్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్కూల్ బస్సు వాహనాల పిటినెస్ గురించి బస్సు డ్రైవర్లు, నిర్వహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్కూల్ బస్సులలో విధిగా మెడికల్ కిట్లు, డ్రైవర్ ఆరోగ్య స్థితి కార్డు, ఇతర పత్రాలు ఉండాలని సూచించారు. డ్రైవర్లకు తగు శిక్షణ ఇవ్వాలని, నిబంధనలు పాటించే విధంగా చూడాలని కోరారు. ప్రతి బస్సుకు ఎమర్జెన్సీ దారి ఉండా లని, ప్రమాదాలు జరిగిన సమయంలో డ్రైవర్లు అప్రమత్తం గా ఉండి విద్యార్థులను కాపాడాలని సూచించారు. స్కూల్ బస్సులలో ప్రయాణించే విద్యార్థుల వివరాలతో కూడిన పత్రాలు కూడా సమర్పించాలని సూచించారు. నిబంధనలు ఉల్లఘించే వాహన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సబితమ్మకు శుభాకాంక్షలు తెలిపిన అరవింద్‌శర్మ

సబితఇంద్రారెడ్డికి స్వీట్ బాక్స్ ఇస్తున్న అరవింద్‌శర్మ

ఎల్‌బినగర్, మే 7 ప్రభాతవార్త: మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని ఓబులాపురం మైన్స్ కేసులో సిబిఐ కోర్టు నిర్దోషిగా తీర్పునిచ్చినందుకు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితాఇంద్రారెడ్డికి స్వీట్‌బాక్స్ అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా మైసమ్మ ఆలయ మాజీ చైర్మన్ గొడుగు శ్రీనివాస్, రాజు నాయక్, సోహెల్, చండిశ్వర్, సునీల్‌నాయక్, అంజయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ చొరబాటు దారులపై చర్యలు చేపట్టాలి : చింతల

పోలీసులకు వినతిపత్రం అందజేస్తున్న చింతల అరుణాసురేందర్‌యాదవ్

ఎల్‌బినగర్, మే 7 ప్రభాతవార్త: భారత ప్రభుత్వం దేశంలో అక్రమంగా ఉన్న విదేశీయులను గుర్తించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే ప్రయత్నంలో భాగంగా నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న, పనిచేస్తున్న విదేశీయులు, ప్రత్యేకంగా రోహింగ్యాలు, బాంగ్లాదేశీయులు, పాకిస్తానీయులను గుర్తించి పరస్పర ధృవీకరణ చేపట్టి చర్యలు తీసుకోవాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. నాగోల్ డివిజన్‌లో అక్రమ వలసదారుల గుర్తింపు చేపట్టాలని కోరుతూ బుధవారం నాగోల్ డివిజన్ అధ్యక్షులు పంగ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కార్పొరేటర్, నాయకులతో కలిసి నాగోల్ పోలీస్‌స్టేషన్లో పోలీసులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ రక్షణకు సంబంధించి సవాళ్లు ఎదురవుతున్న సమయంలో అనధికారిక వ్యక్తుల ఉనికి దేశ భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉందన్నారు. రెడీమిక్స్, కాంక్రీటు యూనిట్లు, కట్టడం కార్మికుల శిబిరాలు, ప్రభుత్వ, ప్రైవేట్ హౌసింగ్ కాలనీలు, టైర్ పంక్చర్ షాపులు, పెట్రోల్ బంకులు, అనధికార స్లమ్ ప్రాంతాలలో తనిఖీలు చేపట్టాలని కోరారు. తద్వారా దేశ అంతర్గత భద్రతా వ్యవస్థను బలోపేతం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం బాలకృష్ణ గౌడ్, సిద్దాల ఐలయ్య, చరణ్‌రెడ్డి, కొప్పెర శ్యామల, పాల్వాయి సంజీవరెడ్డి వస్పరి మల్లేష్, కేశిరెడ్డి పద్మరెడ్డి, లయ కాలంశెట్టి, చంద్రశేఖర్‌గుప్త, శివశంకర్, విజయ్‌శంకర్, తారల్ తదితరులు పాల్గొన్నారు.

సింధూర దాడిపై బిజెపి నేతల హర్షం

ప్రధాని మోడీ కటౌట్ వద్ద జాతీయ జెండాలతో సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు యశ్పాల్‌గౌడ్ తదితరులు

ఎల్‌బినగర్, మే 7 ప్రభాతవార్త: సింధూర్ దాడిపై భారత పౌరులు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు యశ్పాల్‌గౌడ్ పేర్కొన్నారు. యశ్పాల్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మోహన్ నగర్‌లో సింధూరం ఆపరేషన్‌కి మద్దతుగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ భారీకటౌట్ ఏర్పాటు చేసి జాతీయ జెండాలో చేతబట్టి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల సింధూరం తుడిచిన టెర్రరిస్టులబీ బుద్ధి చెబుతూ ఆపరేషన్ సింధూర్ అనే పేరిట టెర్రరిస్టులను అంతం చేసి వారి స్థావరాలను ధ్వంసం చేసిన మోదీ సర్కార్ విజయం సాధించింది అన్నారు. పాకిస్తాన్ చేసిన ఉగ్రదాడికి ప్రతి చర్యగా భారత్ సైన్యం చేసిన ఆపరేషన్ సింధూర్‌పై ప్రతి గర్వపడుతున్నాడని, భారతదేశ సైన్యానికి భారతీయులు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు కిరణ్‌కుమార్, వినోద్‌కుమార్, గౌరవ్‌షా, కొర్లపల్లి రాజు, సంప్రిత్, యశ్వంత్, విష్ణు, మల్లికార్జున్, విగ్నేష్, సాయికిరణ్, మనోజ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న బండచంద్రారెడ్డి

తార్నాక, మే 7 ప్రభాతవార్త : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 336వ ఆరాధన మహోత్సవం బుధవారం లాలాపేటలో వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి కృప ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రుద్రవరం వెంకటేశ్వర చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం అన్నదాన కార్యక్రమాన్ని చంద్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమం లో జలాల్పురం సదానంద్ చారి, జిలాల్పురం గౌరీ శంకర్, ఓంకార్ చారి, జలాల్పురం సాయికుమార్,అయ్యప్ప చారి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన మీర్ పేట్ కార్పొరేషన్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు, మాజీ ఉప సర్పంచ